రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

కొడంగల్‌లో నూతనంగా పునర్నిర్మించనున్న శ్రీవారి ఆలయ నమూనా

శ్రీవారి సేవకు రారండి

తిరుమలను తలపించేలా కొడంగల్ వెంకటేశ్వర స్వామి ఆలయం

కొడంగల్, మే 7, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన మహాలక్ష్మి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయానికి మహర్దశ పట్టనుంది. ఈ ఆలయ పునర్నిర్మాణానికి ఈ నెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా భూమిపూజ నిర్వహించ నున్నారు.

ఉదయం ఆయన హైదరాబాద్ నుంచి హెలిక్యాప్టర్‌లో కొడంగల్‌కు చేరుకోనున్నారు. హ్యెలిప్యాడ్ నుంచి నేరుగా వేంకటేశ్వరస్వామి ఆలయానికి వస్తారు. టిటిడి అర్చక బృందం అధ్వర్యంలో నిర్వహించే ప్రత్యేక పూజలలో పాల్గొంటారు. అనంతరం శ్రీవైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మించే ఆలయానికి ఉత్తరాషాఢ నక్షత్ర యుక్త వృషభ లగ్నమున 7.10 నిమిషాల నుంచి 8.20 వరకూ ఆలయ ప్రథమ శిలేష్ఠికాన్యాస (శంకుస్థాపన మహోత్సవం)లో పాల్గొంటారు. అనంతరం కోస్గీలోని వేణుగోపాలస్వామి ఆలయం, దౌల్తాబాద్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాల పునర్నిర్మాణాలకు సిఎం శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కమిషనర్‌లు, సిఎంఒ ప్రత్యేక కార్యదర్శి, దేవాదాయ శాఖ కమిషనర్‌తో పాటు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

రూ.110 కోట్లు మంజూరు చేసిన రేవంత్ సర్కార్

18 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళిక

నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన

5.63 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో నిర్మాణాలు

తూర్పు వైపున ఐదంతస్తుల భారీ రాజగోపురం

40 అడుగుల మాడవీధుల నిర్మాణం

సిఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లూ పూర్తి

నిర్మాణాలకు 18 నెలలే గడువు

తిరుమల తరహాలో కృష్ణశిలలతో, రాజగోపురాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్న ఈ ఆలయానికి రాష్ట్ర ప్రభుత్వం కోసం రూ.110 కోట్లు మంజూరు చేసింది. పుష్కరిణి, కళ్యాణకట్ట, అన్నదాన సత్రం వంటి అత్యాధునిక సదుపాయాలతో 18 నెలల్లో ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం భక్తుల దర్శనం కోసం బాలాలయం అందుబాటులో ఉంచారు.

తిరుమల తరహాలో ఆధ్యాత్మిక శోభ

కొడంగల్ మహాలక్ష్మి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం ఇకపై సరికొత్త ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుంది. 56 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరడంతో.. దీనిని తిరుమల క్షేత్రాన్ని తలపించేలా పునర్నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఎపిలో సిద్ధమవుతున్న కృష్ణశిల

ఈ ప్రతిష్టాత్మక ఆలయ నిర్మాణం కోసం స్థల సమస్య తలెత్తకుండా సమీపంలోని 96 నివాసాలను ఖాళీ చేయించి, వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందజేసింది. దీంతో ఇప్పుడు 5.63 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణాలు జరగనున్నాయి. ఏపీలో సిద్ధమవుతున్న కృష్ణశిలలను ఈ నిర్మాణానికి వినియోగిస్తుండటం విశేషం. పనుల పర్యవేక్షణ బాధ్యతను దేవాదాయ శాఖ అధికారులతో పాటు సిఎం ప్రత్యేక కార్యదర్శి శ్రీనివాసరాజు, కలెక్టర్‌కి అప్పగించారు. ఈ మొత్తం పనులను 18 నెలల్లోగా పూర్తి చేయాలనే గడువును ప్రభుత్వం విధించింది.

ప్రధాన ఆలయానికి రూ.28.68 కోట్లు

ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ప్రధాన ఆలయానికి రూ.28.68 కోట్లు వెచ్చిస్తున్నారు. గర్భగుడికి కుడివైపున మహాలక్ష్మి అమ్మవారు, ఎడమవైపున గోదాదేవి, ఎదురుగా గరుడాళ్వారు ఆలయాలను నిర్మిస్తారు. తూర్పు వైపున ఐదంతస్తుల భారీ రాజగోపురం, మిగిలిన మూడు వైపులా మూడంతస్తుల రాజగోపురాలు కొలువుదీరనున్నాయి. ఉపాలయాలైన భూవరాహ స్వామి, బేడీ ఆంజనేయస్వామి, భీమేశ్వరస్వామి ఆలయాల కోసం మరో రూ.7.17 కోట్లు కేటాయించారు.

ఆలయం ఎదురుగా శ్రీవారి పుష్కరిణి

ఆలయ వెలుపల భక్తుల సౌకర్యార్థం రూ.20.86 కోట్లతో వివిధ పనులు చేపట్టనున్నారు. వరాహ స్వామి ఆలయం ఎదురుగా శ్రీవారి పుష్కరిణిని, భక్తులు తలనీలాలు సమర్పించేందుకు కళ్యాణకట్టను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు పరిపాలనా భవనం, అత్యాధునిక వంటశాల, నిత్యాన్నదాన సత్రం వంటి వసతులు అందుబాటులోకి రానున్నాయి. 40 అడుగుల మాడవీధుల నిర్మాణం భక్తులకు తిరుమల అనుభూతిని కలిగిస్తుంది. ప్రస్తుత పనుల నేపథ్యంలో ప్రధాన ఆలయాన్ని మూసివేసి పక్కనే నిర్మించిన బాలాలయంలో స్వామివారి దర్శనం కల్పిస్తున్నారు.

వైభవంగా గోగణ పూజ

మరోవైపు కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి ఆగమశాస్త్ర విధానంలో ముందస్తు సన్నాహాలు వైభవంగా జరుతున్నాయి. మూడు రోజుల పాటు కొనసాగుతున్న ప్రత్యేక పూజల్లో భాగంగా గురువారం టిటిడి అర్చక బృందం అధ్వర్యంలో ఉదయం పుణ్యాహవాచనం, రక్షాబంధన పూజ, వాస్తు హోమం, గోగణ పూజ, గోగణ నివేదన, పూర్ణాహుతి వైదిక కార్యక్రమాలు శ్రీవైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం వైభవంగా నిర్వహించారు. టిటిడి అర్చక బందం అధ్వర్యంలో వైభవపేతంగా పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సిఎంఒ ప్రత్యేక కార్యదర్శి శ్రీనివాసరాజు

పెద్దమ్మ వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడుతున్న ఎంపి ఈటల

'అమ్మ' సంబురంతో ఆధ్యాత్మిక వైభవం

ఘట్‌కేసర్ రూరల్, మే 7, ప్రభాతవార్త: పెద్దమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న కల్యాణ మహోత్సవం గ్రామ ఆధ్యాత్మిక వైభవానికి నిదర్శనమని మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. పోచారం డివిజన్ యంనంపేట్‌లోని పెద్దమ్మ అమ్మవారి నాలుగవ వార్షికోత్సవ వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా ఆలయం దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. ఆలయ నిర్మాణంలో అన్ని వర్గాల భక్తులు భాగస్వాములు కావడం గ్రామ ఐక్యతకు చాటి చెప్పిందని అభినందించారు. రాబోయే రోజుల్లో ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. భక్తులకు స్థానిక నాయకులు సాయినాథ్ గౌడ్, పి. రాజేశ్ గౌడ్ అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కె. ఈశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రావల్‌కోల్ పద్మారావు ముదిరాజ్, మాజీ సర్పంచ్ పి. రాములు, మాజీ ఉప సర్పంచ్ రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్‌వేపై కారు పల్టీ

విద్యార్థులకు గాయాలు

అత్తాపూర్ మే7, ప్రభాతవార్త : రాజేంద్రనగర్ పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపై అతివేగంగా వచ్చిన కారు అదుపుతప్పి రోడ్డు ప్రమాణానికి గురైంది.లార్స్ కళాశాల నుండి భర్మత్‌పురాకు టిఎస్09 ఈవి 5663 సుజుకి ఎస్ క్రాస్ కారులో విద్యార్థులు



మహ్మద్ షఫీయా న్ అర్షక్, అల్తాఫ్, అబ్దులాలు బయదేరారు. ఈ క్రమంలో రాజేంద్రనగర్ పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపై వెళ్తుండగా పిల్లర్ నెంబర్ 150 సమీపంలో రాగానే అతివేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు విద్యార్థులు ప్రమాదంలో గాయపడ్డారు. అయితే అదృష్టవశాత్తూ వారు ప్రాణాపాయం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ రాజు సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అందరి భాగస్వామ్యంతో ఆరోగ్య వాతావరణం

జూబ్లీహిల్స్, మే 7, ప్రభాతవార్తః

ఆరోగ్యకరమైన నగర నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమైనదని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో గురువారం పర్యటించిన ఆయన వేసవి కాలంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను సమీక్షించారు. ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.

300 మొక్కలకు బతికింది 3

కొడంగల్‌లో డివైడర్‌పై మొక్కలు నాటుతున్న మున్సిపల్ కార్మికులు

గతంలో మొక్కలు లేకున్నా.. నీటి ట్యాంకర్ల ఖర్చు చూపించి నిధులు స్వాహా?

రూ.లక్షలు వెచ్చించినా నెరవేరని హరిత లక్ష్యం

తాజాగా తొమ్మిది వేల మొక్కలకు సన్నాహాలు

రూ.45 లక్షలు నిధులిచ్చినా కాంట్రాక్టర్ కక్కుర్తి

డివైడర్‌లపై రాళ్లతో కూడిన మట్టిలోనే మొక్కలు

ఇలా అయితే ఏ ఒక్కటి బతికే అవకాశం లేదని స్థానికుల ఆవేదన

కొడంగల్, మే 7, ప్రభాతవార్త: కొడంగల్ మున్సిపాలిటీ సుందరీకరణ లక్ష్యం సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా నీరుగారుతోంది. పట్టణాభివృద్ధిలో భాగంగా చేపట్టిన గ్రీనరి బాధ్యతను హెచ్ఎండీఏకు అప్పగించారు. పట్టణంలో పార్కుల అభివృద్ధితోపాటు పచ్చదనం పెంపొందించటానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 21 పార్కులు అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఆర్టీసీ బస్టాండ్‌లో, కోర్టు ప్రాంగణంలో, తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయాలతో పాటు మరికొన్ని కార్యాలయాల్లో మొక్కల పెంపకం చేస్తున్నారు. వీటితో పాటు రోడ్డుకు మధ్యలో డివైడర్‌పై మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకుంది. ఇంతవరకు బాగానే ఉన్నా పర్యవేక్షణ లోపంతో పనులు సరిగ్గా సాగడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి తాండూర్, మహబూబ్‌నగర్, యాద్గిర్, హైద్రాబాద్ రోడ్డు ఇలా నాలుగు రోడ్లపై కొత్తగా డివైడర్‌లు ఏర్పాటు చేశారు. ఇందులో కొత్తగా మొక్కలు నాటేందుకు మట్టిని నింపి మొక్కలు నాటుతున్నారు. వాస్తవానికి మొక్కలు బతకాలంటే ఎర్రమట్టి, సారంతో కూడి ఉంటే మొక్కలు బాగా ఎదుగుతాయి. అధికారులు సైతం రాళ్ళు లేని మెత్తితి మొరం వేసి ఒక ఫీటు వరకు మొక్కలకు అనువైన ఎర్రమట్టి వేయాలని సూచించినా కాంట్రాక్టర్ ఆ విధంగా చేయడం లేదు. ప్రస్తుతం డివైడర్‌లపై రాళ్లతో కూడిన మట్టి నింపుతున్నారు. గతంలో ఇలాంటి పనులు చేయడం వల్ల సుమారు 300 మొక్కలు నాటితే కేవలం మూడు మొక్కలు బతికాయి. ప్రస్తుతం రూ.45లక్షలతో తొమ్మిది వేల మొక్కలు నాటుతున్నారు. సరైన విధంగా మట్టి వాడకం చేయకపోతే పెట్టిన మొక్కలు ఏ ఒక్కటి బతికే అవకాశం లేదు. గతంలో మొక్కలు లేకున్నా రోజు ట్యాంకర్ల ద్వారా నీరు పోసినట్లు చూపి డబ్బులు తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికైనా నాణ్యమైన మట్టిని వేసి మొక్కలను సంరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యమైన ఎర్రమట్టి వేయాల్సిందే:
హెచ్ఎండీపి అధికారి సత్య

డివైడర్ల మధ్యలో మొక్కలు నాటే వ్యవహారంలో కాంట్రాక్టర్ల కక్కుర్తిపై హెచ్ఎండీఏ అధికారి సత్య సీరియస్ అయ్యారు. కొంత మేర రాళ్ళులేని మొరం వేసి ఒక అడుగు వరకు నాణ్యమైన ఎర్రమట్టిని వెయ్యాల్సిందేనని స్పష్టంచేశారు. ఇప్పటికే ప్రారంభమైన నాణ్యత లేని పనులను నిలిపివేయాలని ఆదేశించామని చెప్పారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పార్క్ స్థలంలో సాగుతున్న నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న కాలనీవాసులు

పార్కు స్థలాన్ని కాజేస్తున్నారు

కబ్జాలను అడ్డుకోండి

కమిషనర్‌కు స్థానికుల ఫిర్యాదు

షాద్‌నగర్, మే 7, ప్రభాతవార్త : కాలనీవాసులకు ఉపయోగపడే పార్కు స్థలం.. అయితేనేమి.. ప్రయాణికులకు ఉపయోగపడే రహదారి స్థలం.. అయినా సరే.. ఖాళీగా స్థలం కనిపిస్తే చాలు.. కబ్జా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టున్నారు.. అడ్డంగా ఆక్రమించడమే కాకుండా నిర్మాణాలు కూడా మొదలుపెట్టారు.. దీనితో ఈ అడ్డగోలు అక్రమణను అడ్డుకునేందుకు కాలనీవాసులు యుద్ధం మొదలు పెట్టారు. వివరాల్లోకి వెళితే.. షాద్ నగర్ మున్సి పాలిటీ పరిధిలోని 6వ వార్డులో డ్రీమ్ ల్యాండ్ కాలనీ పార్కు ఉంది. ఇక్కడే ఒక ప్రైవేటు స్కూలు, మధ్యలో 33 ఫీట్ల రహదారి ఉన్నాయి. సర్వేనెంబర్ 167/పిలో ఉన్న రెండు పార్కు స్థలాలలో సదరు స్కూల్ ముందు ఉంది. మున్సిపా లిటీకి సంబంధించిన స్థలంలో ప్రైవేటు పాఠశాల నిర్వా హకులు నిర్మాణాలు ప్రారం భించటంతో కాలనీవాసులు అభ్యం తరం చెప్పారు. అయినా నిర్వాహకులు యథావిధిగా కొనసాగిస్తుండడంతో మోహన్ రెడ్డి, శిల్ప, నరసింహారెడ్డి, గడ్డం నరసింహారెడ్డి, భీమా నాయక్, శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు షాద్‌నగర్ మున్సిపాలిటీ కమిషనర్ సునీత రెడ్డికు ఫిర్యాదు చేశారు. ప్రజల ఉపయోగం కోసం ఉన్న పార్కు, రహదారులు, లేఔట్ ప్లాన్ ఆధారంగా ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేశామని పేర్కున్నారు. ఆమోదించబడిన లేఅవుట్ సరిహద్దులను సరిగ్గా పాటించకుండా పార్కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతోందన్నారు. కాలనీకి చెందిన కాంగ్రెస్ నేత పి. శ్రీశైలం గౌడ్ ఇంటిముందు 12 అడుగుల మేరకు ఖాళీ స్థలం ఉందని, ప్రహరీ మాత్రం స్థలానికి అనుగుణంగా నిర్మించక పోవడం వల్ల అవకతవకలు ఉన్నట్లు తమకు అనుమానం ఉందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పది అడుగుల వెడల్పు గల గేటును ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు ఉన్నాయని, దీనివల్ల ఈ ప్రాంతంలో పార్కు స్థలం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని ఫిర్యాదు చేశారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి పార్కు స్థలాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. తగిన చర్యలు తీసుకొని పార్కు స్థలాన్ని పరిరక్షిస్తామని మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి హామీ ఇచ్చారు.

అగ్నిప్రమాదంలో సెక్యూరిటీ గార్డు సజీవ దహనం

మైలార్‌దేవ్‌పల్లి, మే 7, ప్రభాతవార్త : అగ్ని ప్రమాదంలో బిహార్‌కు చెందిన ఓ సెక్యూరిటీ గార్డు మంటల్లో చిక్కుకు ని సజీవ దహనమైన సంఘటన గురువారం తెల్లవారు జామున మైలార్‌దే వ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ పైడి నాయుడు కథనం ప్రకారం...బిహార్ రాష్ట్రానికి చెందిన వికాస్ కుమార్ సింగ్ (23) కుటుంబ సభ్యులతో కలిసి బృందావన్ కాలనీలో నివసిస్తున్నాడు.వికాస్ కుమార్ సింగ్ గత కొంత కాలం నుంచి ప్రైవేట్ సెక్యూరిటి గార్డుగా పని చేస్తున్నాడు.బుధవారం రాత్రి తండ్రితో పాటు కుటుంబ సభ్యులు ఇంట్లో నిద్ర పోగా,వికాస్ కుమార్ సింగ్ మరో వ్యక్తితో కలిసి ఇంట్లోని మొదటి అంతస్తులోని గదిలో నిద్ర పోయారు.

తెల్లవారు జామున ఐదు గంటల సమయంలో వికాస్‌తో పాటు నిద్ర పోయిన వ్యక్తి వాకింగ్‌కు వెళ్లాడు.కాగాఐదున్నర గంటల సమయంలో ఆకస్మాత్తుగా గదిలోకి మంటలు వ్యాపించాయి.నిద్ర మత్తులో ఉన్న వికాస్ కుమార్ సింగ్ నిద్ర నుంచి లేచి తలుపు వరకు వచ్చాడు.అప్పటికే మంటలతో పాటు పొగ గదిలోకి వ్యాపించటంతో వికాస్ కుమార్ సింగ్ ఊపి రాడక సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వికాస్ కుమార్ సింగ్ మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూ ట్ వల్లనే అగ్ని ప్రమాదం జరిగి ఉండ వచ్చునని పోలీసులు భావిస్తున్నారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

స్కానింగ్ కేంద్రాలపై నిరంతర తనిఖీలు

కలెక్టర్ డా.ప్రియాంక ఆల ఆదేశం

హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త: జిల్లాలో స్కానింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపాలు ఉన్నచో కఠి నమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పిసిఅండ్‌పిఎన్‌డిటి చట్టం, క్లినికల్ ఎస్టా బ్లిష్మెంట్ చట్టాల అమలుపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమావేశంలో ప్రజా ఆరోగ్య పరిరక్షణ, లింగ వివక్ష నివారణ అలాగే వైద్య సంస్థల నియంత్రణలో పారదర్శకతను పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలను సంబంధిత యుపిహెచ్‌సి పరిధిలో మ్యాపింగ్ చేసి, వారి పర్యవేక్షణలో ఉంచాలని క్లస్టర్ వారీగా స్కానింగ్ కేంద్రాల జాబితాను సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ఎప్పటికప్పుడు రిపోర్టులను క్రమం తప్ప కుండా ప్రతి నెల నివేదిక సమర్పించాలని ఏవైనా లోపాలు గమనిస్తే సం బంధిత కేంద్రాలపై చర్యలు చేపట్టాలని తెలిపారు.

శాఖల మధ్య సమన్వయం అవసరం

సికింద్రాబాద్, మే 7 ప్రభాతవార్త: మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా పాలనలో భాగంగా వివిధ శాఖల పనితీరు, సాధించిన పురోగతిపై గురువారం తార్నాకలోని ప్రధాన కార్యాలయంలో ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి జోనల్ కమిషనర్లు, హెచ్‌వోడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందాలంటే విభాగాల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. ప్రతి శాఖ పని తీరును వేగవంతం చేయాలన్నారు.

కమ్మ కార్పొరేషన్ చైర్మన్ రమేష్‌కు సత్కారం

షాద్‌నగర్, మే 7, ప్రభాతవార్త : కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన రాష్ట్ర కమ్మ సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షుడు బండి రమేష్‌ను షాద్‌నగర్ కమ్మ సమైక్య వేదిక నాయకులు గురువారం సన్మానించారు. కులంలోని పేదలకు కార్పొరేషన్ ద్వారా సేవలు అందించాలని కోరారు. బండి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తన పైన నమ్మకం ఉంచి కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కమ్మ సంఘాల ద్వారా అవసరమైన వారికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ సంఘాల సమాఖ్య నాయకులు బొడ్డు రవిశంకర్, రత్నాకర్ రావు, రామకృష్ణ ప్రసాద్ మరియు షాద్ నగర్ కమ్మ సమైక్య వేదిక అధ్యక్షుడు మన్నవ సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి మాకినేని వెంకట నారాయణ, కోశాధికారి కాపా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు మదమంచి ఆనందరావు, పాములపాటి మల్లికార్జునరావు, జడ్చర్ల కమ్మ సంఘం ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ రావు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

ప్రధాని సభకు సంబంధించిన వివరాలు గోడపై రాస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి

షాద్‌నగర్, మే 7, ప్రభాతవార్త : ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ వస్తున్న సందర్భంగా ఫరూఖ్ నగర్ మండలం కందివనం గ్రామంలో మండల అధ్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై పోస్టర్ విడుదల చేయడం జరిగింది. విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. ఈ నెల 10 వ తేదీన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు సందీప్, అజయ్, ఆంజనేయులు, ప్రశాంత్, శివ, నవీన్, గణేష్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో 'స్పెషల్' పాలన షురూ..

ముగిసిన పాలకవర్గం గడువు

ప్రత్యేక అధికారి శ్రీధర్

కొత్తూరు, మే 7, ప్రభాతవార్త: కొత్తూరు మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం గురువారంతో అధికారికంగా ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మున్సిపాలిటీ పరిపాలన నిరంతరంగా కొన సాగేందుకు సిడిఎంఎ జాయింట్ డైరెక్టర్ పి. శ్రీధర్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టీకే శ్రీదేవి (ఐఏఎస్) ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపాలిటీకి తదుపరి ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పాలన కొనసాగనుంది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు, పౌర సేవలు యథావిధిగా కొనసాగుతాయని మున్సిపల్ కమిషనర్ బాలాజీ తెలిపారు.ప్రత్యేక అధికారి నియామకంతో మున్సిపాలిటీ పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బోరు మోటర్ ప్రారంభిస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్ తదితరులు

ప్రజల అవసరాలే మా ప్రాధాన్యం: సర్పంచ్

కొత్తూర్, మే 7, ప్రభాతవార్త: వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యగా కొత్తూరు మండలం ఇముల నర్వ గ్రామంలో గురువారం జీపీ నిధులతో సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ నూతన బోరు మోటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన తన ప్రధాన బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా వేసవిలో నీటి కొరత ఏర్పడకుండా గ్రామంలో అవసరమైన ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరాజ్, సెక్రటరీ కృష్ణ కాంత్ రెడ్డి, వార్డు సభ్యులు కమ్మరి హైమావతి, బిచ్చ నాయక్, మాధవి బాబు ముదిరాజ్, సయ్యద్ రియాజ్, ప్రేమ్ కుమార్, లక్ష్మి ృ, ము ఖీత్, మంజుల, సాలి, రాజేందర్, పెంటనోళ్ళ రవికుమార్, సునీత భూషణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్ తదితరులు

వైభవంగా వీరాంజనేయ స్వామి ఉత్సవాలు

కొత్తూర్, మే 7, ప్రభాతవార్త: కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తండాలో శ్రీ వీరాంజనేయ స్వామి 8వ వార్షికోత్సవాలు గురువారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్స వాలను సర్పంచ్ మీనాక్షి దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ ప్రజలు భారీగా పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమానికి మల్లాపూర్ సర్పంచ్ నరహరిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పిన్నింటి హరిత మధుసూదన్ రెడ్డి, హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీ వీరాంజనేయ స్వామి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షి ంచారు. గ్రామంలో సుఖశాంతులు నెలకొని ప్రజలు ఆయురా రోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్య తను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి, వార్డ్ సభ్యులు సునీత శంకర్, దశరథ్, జయేందర్,రాజు, మురళి, భరత్, దయానంద్, శ్రీను, నరేష్, నరసింహ, శంకర్, మహేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యార్థిని సయ్యద్ జబీన్ ఫాతిమాకు డాక్టరేట్

ఘట్‌కేసర్ రూరల్, మే 7, ప్రభాతవార్త: వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థిని సయ్యద్ జబీన్ ఫాతిమా ఫార్మకాలజీ విభాగంలో డాక్టరేట్ సాధించినట్లు కళాశాల అధ్యాపక బృందం గురువారం నాడొక ప్రకటనలో తెలిపారు. సయ్యద్ జబీన్ ఫాతిమా ఫార్మకాలజీ విభాగంలో డయాబెటిస్‌తో అనుబంధమైన అల్జీమర్స్ వ్యాధిలో టార్గెట్ బేస్డ్ అప్రోచ్ ద్వారా ఫైటోకాన్సిట్యువెంట్స్ యొక్క న్యూరోప్రొటెక్టివ్ క్రియాశీలతపై చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ లభించినట్లు తెలిపారు. డాక్టర్ దేవర కొండ కృష్ణప్రసాద్ మార్గదర్శకత్వంలో డాక్టరేట్ పొందినట్లు తెలిపారు. డాక్టరేట్ పొందిన విద్యార్థిని స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ వసుధా బక్షి, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంటు డీన్ డాక్టర్ సతీశ్ కుమరన్, ఎగ్జామినేషన్స్ డీన్ ముత్తారెడ్డి, సికిందర్ బాబా, కళాశాల అధ్యాపకులు తదితరులు డాక్టరేట్ సాధించిన విద్యార్థి జబీన్ ఫాతిమాను అభినందించినట్లు తెలిపారు.

విద్యుత్ సిబ్బందికి భద్రతపై అవగాహన పెరగాలి

హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త :

విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ శాఖ సిబ్బందిలో భద్రతపై అవగాహన పెంపొందించి ప్రమాదాలను నివారించడమే విద్యుత్ భద్రత వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని టీజీఎస్పీడీసీఎల్ మేడ్చల్ సీఈ పీవీ రమేష్ అన్నారు. విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం హబ్సిగూడ సర్కిల్ కార్యాలయంలో హబ్సి గూడ సర్కిల్ ఎస్ఇ వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

గన్నీ బస్తాలు పూర్తిస్థాయిలో సరఫరా చేయాలి

పూడూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రవీందర్

మేడ్చల్, మే 7, ప్రభాతవార్త : ధాన్యానికి సరిపడా గన్నీ బస్తాలను రైతులకు సరఫరా చేసి, మొత్తం వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉడుత రవిం దర్ డిమాండ్ చేశారు. మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలోని సహకార సంఘంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన గురువారం సందర్శించారు. కేంద్రంలో సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డిని కలిసి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన రావల్ కోల్ గ్రామంలో ధాన్యాన్ని ఆరబోసిన రైతులను కలిసి ధా న్యం అమ్ముకోవడంలో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యానికి సరిపడే గన్నీ బ్యాగులను రైతులకు సరైన సమయంలో అందడం లేదని ఆయన ఆరోపించారు. అదేవిధంగా సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500లు రైతులకు బోనస్ ఇస్తున్నామని ప్రభు త్వం ప్రచారం చేసుకుంటున్నదని, కాని ఒక్క పూడూరు సహకార సంఘం పరిధిలో ఇంతవరకు అమ్మకాలు చేపట్టిన 250 మంది రైతులకు 19,812 బస్తాల సన్న ధాన్యానికి ఇప్పటికీ బోనస్ ఇవ్వకుండా ప్రభుత్వం మొండిచేయి చూపిందని అన్నారు. రైతులకు దాన్యం డబ్బులు అందడంలో ఆలస్యం కావడం, మట్టికి, బ్యాగుకు కటింగ్ పేరుతో 2 కిలోల వరకు తరగు తీస్తుండటంతో రైతులు ప్రైవేట్ మిల్లులకు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యాన్ని పెట్టుకొని ఇప్పటికీ కేవలం 15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించినట్టు స్వయంగా మంత్రి చెప్తున్నారని అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా వరి కోతలు ముమ్మరం అవుతున్న క్రమంలో ప్రభుత్వం గన్ని బ్యాగులతోపాటు ఇతర అన్ని రకాల ఏర్పాట్లు వెంటనే చేసి, కొనుగోల్లు వేగం పెంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జీఎంపిఎస్ జిల్లా కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య, రైతులు సానం మల్లేష్ యాదవ్, ఇటబోయిన అనిల్ యాదవ్, రఘువీర్ సింగ్, నరసాపురం శ్రీనివాస్, సల్ల మల్లేష్, విఠల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బోలబోయిన మల్లేష్, లింగం నాయక్, కొక్కొండ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో సర్పంచ్

షాద్‌నగర్, మే 7, ప్రభాతవార్త : షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండలం వెల్జర్ల గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద మంజూరైన గృహాన్ని వెల్జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ గ్రామ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల తో కలిసి ప్రారంభించారు. సందర్భంగా లబ్దిదారులు మంగలి గౌతమికు నూతన దుస్తులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదల సంక్షేమం దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ పథకం ద్వారా అనేక మంది పేదలు సంతోషంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లబ్ధిపొందిన కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించడం జరుగుతోంది. ఈ పథకం కింద మంజూరైన మంగలి గౌతమి నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్ బాబు నాయక్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అనే కలను నిజం చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష ్యం అని అన్నారు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఎంతో మంది నిరాశ్రయులకు స్థిర నివాసం లభిస్తోంది. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని" తెలిపారు.

ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చి తీరుతామని భరోసా ఇచ్చారు. పేదరిక నిర్మూలనే లక్ష ్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమ లు చేస్తోందని సర్పంచ్ ఆర్ బాబు నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జాంగారి రవి, కటికెల మంగమ్మ తిరుపతి యాదవ్, పాత్లావత్ సుజాత రఘు నాయక్, ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్ గ్రామ వార్డు సభ్యులు వెంకటయ్య,కావాలి లక్ష్మయ్య, తుప్పారి రమేష్, చందర్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, సీనియర్ నేతలు అనిమి గణేష్ గౌడ్, కావాలి నర్సింహులు, కెవి ఎం, కావాలి బాల నర్సింహులు, వట్టెల మహేష్ యాదవ్, దొడల శ్రీనివాస్ యాదవ్ , దిర్శనం సాయి, దొడల రఘుపతి యాదవ్, మంగళి అంజయ్య, మంగళి రాములు తదితరులు పాల్గొన్నారు.

2కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ శ్రీదేవి

జనగణనపై అవగాహనకు 2 కే రన్

మేడ్చల్, మే 7, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన జనగణన 2027లో స్వీయ గణన ప్రక్రియ (సెల్ఫ్ ఎన్రో ల్‌మెంట్)పై ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ఎల్లంపేట మున్సిపాలిటీలో అధికారులు 2 కేమారథాన్ రన్ కార్యక్రమాన్ని గురు వారం నిర్వహించారు. ఎల్లంపేటలో వివేకానంద విగ్రహం నుండి ఎల్లంపేట బస్టాప్ వరకు నిర్వహించిన ఈ రన్‌ను మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది, డ్వాక్రా సంఘ మహిళాలు, యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డబిల్‌పూర్ పిఎసిఎస్ పాలకమండలి సభ్యులు

సొసైటీ పాలకమండలి బాధ్యతల స్వీకారం

మేడ్చల్, మే 7. ప్రభాతవార్త : ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్‌పూర్ పీఏసీఎస్ పాలకమండలి సభ్యులు తిరిగి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగిల్‌విండో పాలకమండళ్లను రద్దు చేయడంతో సింగిల్‌విండో చైర్మ న్‌లు కోర్టును ఆశ్రయించగా ఎన్నికల జరిగే వరకు పాత పాలకమం డళ్లను కొనసాగించాలని తీర్పు వెలువడటంతో తిరిగి డబిల్‌పూర్ సింగి ల్ విండో పాలక మండలి కొలువు తీరింది. కాగా డబిల్‌పూర్ సంఘం పాత చైర్మన్ సురేష్‌రెడ్డి ఇటీవల జరిగిన ఎల్లంపేట మున్సిపల్ ఎన్ని కల్లో కౌన్సిలర్‌గా ఎన్నిక అయ్యారు. ఆయన లేకపోవడంతో సంఘం వైస్ చైర్మన్‌గా ఉన్న వెంకటేష్ యాదవ్ చైర్మన్‌గా బాధ్యతలు తీసు కున్నారు. అదే విధంగా డైరెక్టర్లు కూడా బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట మున్సిపల్ కౌన్సిలర్లు సురేష్‌రెడ్డి, ఆరీఫ్, భాస్కర్, డబిల్‌పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

తకరార్ భూములను స్వాధీనం చేసుకోవాలి

షాద్‌నగర్, మే 7, ప్రభాతవార్త : వివాదాస్పదమైన తకరార్ భూము లను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని అర్హులకు అందించాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు డిమాండ్ చేశారు. దీనిపై భూ పరిపాలన కమిషనర్‌కు కూడా గతంలో ఫిర్యాదు చేసినట్లు ఆయన మీడియాకు వెల్లడించారు. ఇటీవల తాను ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ నక్షాలు పరిశీలించగా సర్వేనెంబర్ 685, 686, 687లో తకరార్ భూములు ఉన్నట్లు గుర్తించానని వెల్లడించారు.



మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

685లో 5 ఎకరాల 10 గుంటలు, 686లో ఆరు ఎకరాల 30 గుంటలు, 687లో 24 ఎకరాల 37 గుంటలు ప్రభుత్వ భూమి ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ భూములకు ఎదురుగానే ఫరూక్ నగర్ మండల పరిధిలోకి వచ్చే సర్వే నెంబర్ 253, 254లలో కూడా ప్రభుత్వ భూములు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ఈ భూములపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అదేవిధంగా 16వ శతాబ్దంలో ఈ ప్రాంతాన్ని పాలించిన రాజా సవాయ్ వెంకట్ రెడ్డికి సంబంధించిన గుర్రపు శాల, మామిడి తోట, నీటి బావి, అతిథి గృహం కూడా అదృశ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఇవి కాకుండా వినోబా బావే భూదాన ఉద్యమంలో సేకరించిన వేల ఎకరాల భూములు ఇక్కడ ఉన్నాయని స్పష్టం చేశారు. వీటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బిసి కమిషన్ చైర్మన్, సభ్యులను కలిసి ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ మేరు సంఘం ప్రతినిధులు

బిసి కమిషన్ బృందానికి సత్కారం

చార్మినార్, మే 7 ప్రభాతవార్త : ప్రభుత్వ గెజిట్‌లో మేర, చిప్పోళ్లుగా ఉన్న తమ కులానికి చెందిన అదనంగా మేరు పర్యాయ పదంగా చేర్చి బీసీ కమిషన్ సిఫార్సులను రాష్ట్ర క్యాబినెట్‌లో ఆమోదం పొందిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, కమిటీ సభ్యులను గురువారం మేరు సంఘం రాష్ట్ర ప్రతినిధి బృందం కలిసి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మేరు సంఘం ట్రస్ట్ చైర్మన్ పొడిశెట్టి నర్సింగ్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మేరు సంఘం రాష్ట్ర నేత కె.వెంకటేష్, సంఘం రాష్ట్ర ప్రతినిధులు ఎస్.బి.సాం సాంగే వార్, దీ కొండ నర్సింగరావు, దీ కొండ శ్రీనివాస్‌లతో కూడిన ప్రతినిధి బృందం బిసీ కమిషన్‌కార్యాలయంలో బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్,సభ్యులు తిరుమల గిరి సురేందర్, రాపోలు జయప్రకాష్, బాల లక్ష్మీని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలం

చిక్కడపల్లి మే 7 ప్రభాతవార్త : హైదరాబాద్ వాటర్ బోర్డ్‌లో గత పదేళ్లుగా ఉద్యోగులు, కార్మికుల సమస్యలను గాలికొదిలేసి, కేవ లం వ్యక్తిగత ప్ర యోజనాల కోసం పాకులాడిన నాయకత్వానికి చరమగీతం పాడాలని కార్మిక నాయకులు పిలుపునిచ్చారు. గురు వారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కీలక సమావేశం ప్రస్తుత గుర్తింపు సంఘం నాయకుడు రాంబాబుపై కార్మికుల ఆగ్రహానికి వేదికైంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మేమే అధికారంలో ఉన్నాం, గుర్తింపు మా దగ్గరే ఉంది అని చెప్పుకుంటూ తిరిగిన జి.రాంబాబు యాదవ్, ఉద్యోగుల హక్కుల కోసం పోరాడటంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. మేనేజ్‌మెంట్ ముందు కార్మికుల పక్షాన నిలబడాల్సిన సమయంలో.. కాంట్రాక్టులు, బిల్లులు, సొంత ప్రయోజనాల కోసం నెగోషియేషన్లు చేస్తూ ఉద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. జీతాలు, పదోన్నతులు, బదిలీలు వంటి కీలక అంశాలపై ఎన్నడూ స్పష్టమైన పోరాటం చేయలేదని ధ్వజమెత్తారు.కార్మికుల్లో వస్తున్న వ్యతిరేకతను చూసి భయపడి, గత రెండేళ్లుగా కోర్టులను ఆశ్రయించి ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటున్నారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులను అన్యాయంగా ఇబ్బంది ల్లోకి నెట్టిన రాంబాబుకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు.

ప్రెస్ క్లబ్‌లో ఉత్సాహంగా వేసవి శిక్షణ

చెస్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

హైదరాబాద్, మే 7,ప్రభాతవార్త: ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం మొదలైంది. సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఈసీ సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ గురువారం ఉదయం శిబిరాన్ని ప్రారంభిం చారు. చెస్, యోగా శిబిరాల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ క్రీడాప్రాధికార సంస్థ (శాట్), తెలంగాణ చెస్ సంఘం సహకారంతో చిన్నారులు యోగా, చెస్‌లో మెళకువలు నేర్చుకుంటున్నారు. చెస్ సంఘం అధ్యక్షుడు కేఎస్ ప్రసాద్ వ్యక్తిగతంగా చిన్నారులకు చదరంగంలో శిక్షణ ఇస్తున్నారు. త్వరలోనే పెయింటింగ్‌లో కూడా శిబిరం మొదలవనుంది.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

షాద్‌నగర్, మే 7, ప్రభాతవార్త : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వెల్ జర్ల రైతు వేదికలో వ్యవసాయ క్షేత్రాలు–సౌర విద్యుత్‌పై అవగాహన సదస్సు జరిగింది. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డీఈ శ్యామ్ సుందర్ రెడ్డి, వ్యవసాయ ఏడీఏ రమాదేవి, వ్యవసాయ అధికారి నిశంత్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు ఆర్ బాబు నాయక్, అనురాధ, జ్యోతి శ్రీనివాస్, మంగ రవి నాయక్, శకుంతల ఆనంద్, మల్లేష్ గౌడ్, ఎంసి రాజు, జ్యోతిర్మయి అంజి, శివ రాములు, ఉప సర్పంచ్ లు లింగారెడ్డి గూడ అశోక్, దొడల వెంకటేష్ యాదవ్, నర్సింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాన్ని అందజేస్తున్న సిఈఓ

చేగూర్ పిఎసిఎస్ చైర్మన్‌గా పద్మారావు

నందిగామ, మే 7, ప్రభాతవార్త : నందిగామ మండలం చేగూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా పద్మా రావును కొనసాగిస్తూ ఆ సంఘం డిసిఓ నియామక పత్రాన్ని అందజేశారు. డైరెక్టర్లుగా పదవులు కోల్పోయిన యధావిధిగా డైరెక్టర్లుగా కొనసాగడం జరుగుతుందని ఆ సంఘం సీఈవో వెంకటయ్య పేర్కొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభిస్తున్న సర్పంచ్ కృష్ణ

ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంది

నందిగామ, మే 7, ప్రభాతవార్త : నందిగామ మండల కేంద్రం లో గురువారం గ్రామానికి చెందిన బీస సాయిబాబు, నర్సిం లులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సర్పంచ్ కొమ్ము కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము కృష్ణ మాట్లాడుతూ నిలువ నీడలేని పేదలు ఎంతోమంది ఇంది రమ్మ ఇండ్లతో సంతోషంగా జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రభు త్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, గుర్రంపల్లి మాజీ సర్పంచ్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ కుమార్ గౌడ్, నాయకులు చించేటి కృష్ణ, బొమ్మగల లింగం, నరేందర్ రెడ్డి, తడకల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడీ సభను విజయవంతం చేద్దాం

అత్తాపూర్ మే7, ప్రభాతవార్త : సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయా లని పలువురు బిజెపి నేతలు పిలుపునిచ్చారు. యువ మోర్చా డివిజన్ అధ్యక్షుడు సుల్గే మణికంఠ ఆధ్వన్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ల అధ్యక్షులు మాట్లా డుతూ... మూడోసారి ప్రధాని అయిన తర్వాత మొదటి సారి వస్తున్న నరేంద్ర మోదీ కి ఘన స్వాగతం పలకాలని 10న నిర్వహించే బహిరంగ సభకు అత్తాపూర్, హైదర్గూడ డివిజన్ నుండి బిజెపి నేతలు పెద్ద ఎత్తున బైక్‌లతో ర్యాలీ వెళ్లి విజయ వంతం చేయాలన్నారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్, పస్పుల సందీప్ ముదిరాజ్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, అమర్ రెడ్డి, భూపాల్, అ ఖిల్, లఖన్, శివరాజ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



లేబర్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

అత్తాపూర్, మే7, ప్రభాతవార్త : కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని ఏఐటియుసి నాయకులు పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చింతల్ మెట్ లేబర్ అడ్డాలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు వినియోగంపై అవగాహన కల్పించారు.రాజేంద్రనగర్ మండల ఆధ్వర్యంలో మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి సలీం సయ్యద్ కాజా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి. వల్య మరియు శంషాబాద్ జూనియర్ అసిస్టెంట్ శ్యాం కుమార్ హాజరై మాట్లాడారు... ప్రతి భవన నిర్మాణ కార్మికుడు 110 చెల్లించి భవన నిర్మాణ సంక్షేమ మండలిలో నమోదు చేసుకోవాలని చెప్పారు నమోదు చేసుకున్న కార్మికులకు ఐదు సంవత్సరాల వరకు ఈ కార్డు కాలపరిమితి ఉంటుందని ఈ కార్డు ఉన్న ప్రతి కార్మికుడికి ప్రమాద బీమా కింద పది లక్షల అందించడం జరుగుతుందని అలాగే సహజ మరణం కింద రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని వసతి సహాయ మరియు వివాహ కానుక కింద 30000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు ఎండి సలీం సయ్యద్ కాజా మరియు ఏఐటియుసినాయకులు అలీ భాయ్ మరియు సిపిఐ చింతల్ మెట్ శాఖ కార్యదర్శి ఎండి సాబీర్ భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తథ్యం

హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త: తెలంగాణలో కాంగ్రెస్ అభివృద్ధి శూన్యమని ఎంపి డీకే అరుణ అన్నారు. గురువారం బర్కత్‌పురాలోని బీజేపీ హైదరాబాద్ సిటీ కార్యాలయంలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో డీకే అరుణ మాట్లా డుతూ తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని, డబుల్ ఇంజిన్ సర్కార్ తథ్యమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మాటల మనిషి కాదని, చేతల మనిషి అని ఆమె అన్నారు. దేశ అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న మంచ్ ప్రతినిధులు

మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

తాండూరు, మే 7, ప్రభాతవార్త : మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో బాటసారులకు బాసటగా మజ్జిగ పంపిణీ చేపట్టారు. ప్రతి ఏడాది వేసవిలో మంచ్ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో చలివేంద్రాలతో పాటు మజ్జిగను పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాదికూడ పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సమీపంలో మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి రోజు సుమారు వెయ్యి మందికి మజ్జిగను అందిస్తున్నారు. ఈ సందర్భంగా మంచ్ జాతీయ ఫోరమ్ సభ్యులు మన్మోహన్ సారడా, అధ్యక్షులు కిషన్ రాఠి తదితరులు మాట్లాడుతూ.. సామాజిక సేవా దృక్పదంతో మంచ్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. దాతల సహకారంతో మజ్జిగను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మంచ్ కోశాధికారి భరత్ దేవ్డా, జాతీయ కార్యవర్గ సభ్యులు రోహిత్ అగర్వాల్, కార్యదర్శి కరణ్ జైన్, సభ్యులు సునీల్ సార్డా, నిహార సోమాని, నితిన్ సార్డా తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ ఓంకార్ శతజయంతి ముగింపు సభను జయప్రదం చేయాలి

-యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : వరంగల్ జిల్లా నర్సంపేటలో ఈ నెల 12న జరుగనున్న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులు యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపుసభను జయప్రదం చేయాలని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వనం సుధాకర్ అన్నారు. ఓంకార్‌శతజయంతి వార్షికోత్సవ ముగింపు సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం వికారాబాద్ పట్టణంలోని మారుతి నగర్‌లో ఆయన ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ, 2025 మే 12 నుండి 2026 మే 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా కామ్రేడ్ ఓంకార్ అనుసరించి పోరాడిన అనేక అంశాలలో నెలకు ఒక అంశాన్ని ప్రజలలో ముందు ఉంచుతూ సంవత్సరకాలం పాటు ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. భూమి భుక్తి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయుధం చేత పట్టి ఆనాటి నిజాం రజాకార్లకు, దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అని అన్నారు. ఐదు సార్లు రాష్ట్ర శాసనసభకు నర్సంపేట నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించి ప్రజా సమస్యల మీద అసెంబ్లీలో గళం వినిపించి ప్రజలచే అసెంబ్లీ టైగర్ అనిపించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) వికారాబాద్ జిల్లా నాయకులు జి.ప్రభాకర్ రెడ్డి, సి.హెచ్ అనంతమ్మ, పట్నం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంసిపిఐ నాయకులు

రైతులు సబ్సిడి పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

పరిగి ,మే 7, ప్రభాతవార్త: రైతులు వ్యవసాయానికి కావలసిన పరికరాలకు,ప్రభుత్వం అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని, అధునాతన వ్యవసాయ పరికరాలను ఉపయోగించాలని పరిగి మార్కెట్ కమిటి చైర్మన్ పరశురాంరెడ్డి తెలిపారు. గురువారం పరిగి మున్సిపల్ పరిధిలోని నస్కల్ గ్రామ రైతు వేదికలో, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ,99 రోజుల ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ, విద్యుత్ ఇంధన శాఖ ఆధ్వర్యంలో సోలార్‌విద్యుత్ లాభాలు, ప్రభుత్వం ఇస్తున్న సబ్సి డీల గురించి రైతులకు మేలు జరిగే విషయాలపై అవగాహన కల్పిస్తూ, రైతులకు ఇచ్చే సబ్సిడీ పరికరాలు , డ్రోన్ స్ప్రే లాటి అంశాలపై రైతులకు వివరించారు.. మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ పరికరాలు, సోలార్ , డ్రోన్ స్ప్రేలను సద్వినియోగం చేసుకొని, రైతులంతా బాగుపడాలని కోరారు. రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు , పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మో హన్ రెడ్డిదృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం చూపిస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రజిత, విద్యుత్ శాఖ ఏఈ హరికృష్ణ, కౌన్సిలర్లు లక్ష్మీ చంద్రయ్య, అక్కమ్మ, బాలరాజ్, గోవర్ధన్ రెడ్డి, అంజయ్య,దస్తయ్య, రాజేందర్ ,రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం

మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు పిలుపు

ధారూర్,మే7,ప్రభాత వార్త: ఈ నెల 10వ తేదీన సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగసభకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా, వికారాబాద్ నియోజకవర్గంలో సన్నాహక కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ధారూర్ మండల కేంద్రంలోని ఎస్.ఆర్ గార్డెన్‌లో వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు పాండు గౌడ్, మాజీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, బీజేపీ ధారూర్ మండల అధ్యక్షులు రాజు నాయక్ తో కలిసి వడ్ల నందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్ల నందు మాట్లాడుతూ.. భారతదేశ అభివృద్ధి ప్రస్థానంతో పాటు ఖవికసిత తెలంగాణఖ నిర్మాణమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంపై మోదీకి ఉన్న ప్రత్యేక అభిమానానికి నిదర్శనంగా ఈ సభ జరుగుతోందని, అభివృద్ధికి అండగా నిలిచేందుకు వికారాబాద్ నియోజకవర్గం నుండి కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మే 10న మధ్యాహ్నం 3 గంటలకు పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న ఈ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, బూత్ అధ్యక్షులు, మండల కార్యవర్గ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన గోనె ప్రతాప్ రెడ్డి

చేవెళ్ల, మే 7, ప్రభాతవార్త : సహకార సంఘ పాలకవర్గం సభ్యులకు పదవి కాలం మరో ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా సంఘ పాలకవర్గ సభ్యులకు రీ అపాయింట్మెంట్ ఆర్డర్ అందజేస్తూ గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూసంఘం అభివృద్ధి చేయుటకు మరో ఆరు నెలలు గడుగు లభించినందుకు అభినందనలు తెలియజేశారు. అదే విధంగా రైతులకు సేవలు అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ మల్లేష్,డైరెక్టర్లు పడాల రాములు, రాఘవరెడ్డి, సునీల్ చారి, శివకుమార్ రెడ్డి, మాధవరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శివరాజ్, నరేందర్, ఉపేందర్ సింగ్, లక్ష్మయ్య, బాలమ్మ, సంఘ సీఈవో భరత్ కుమార్, సిబ్బంది, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, జంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


గోనే ప్రతాప్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

శామీర్‌పేటలోని రైతు సేవా సహకార సంఘం ప్రాంగణంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్,మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి,పాల్గొన్న వివిధ చైర్మన్లు, పాలకవర్గం వారు,బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి నాయకుల దృశ్యం

శామీర్‌పేట, మే 7, ప్రభాతవార్త: శామీర్‌పేట రైతుసేవా సహకార సంఘం ప్రాంగణంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డిలు కలిసి ప్రారంభిం చారు. గురువారం శామీర్‌పేట రైతుసేవా సహకార సంఘం ప్రాంగణంలో ప్రభుత్వం వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగ వారు కలిసి పాల్గొని ప్రారంబించారు. శామీర్‌పేట సొసైటీ చైర్మన్,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్. మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. రైతుల సౌకర్యం కోసం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. దీనిలో శామీర్‌పేట సొసైటీ చైర్మన్,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డితో పాటు అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆర్.లక్ష్మారెడ్డి, ఈ సొసైటి వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, మేడ్చల్ ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్‌లు శ్రీకాంత్‌రెడ్డి, ఇర్రి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు బి.చంద్రశేఖర్‌యాదవ్, డి.ఎల్లుబాయిబాబు, డైరక్టర్లు వంగ భూమిరెడ్డి, బాబుసింగ్, ఎల్.నర్సింలుగౌడ్, కె.బిక్షపతి, నరేందర్‌రెడ్డి ,ఎ.శ్రీని వాస్‌రెడ్డి, మరికొందరు, కౌన్సిలర్‌లు ఎస్.జశ్వంత్‌రెడ్డి, ధీరజ్‌గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, జంగారెడ్డి, అజయ్‌కుమార్, బి.మల్లేశ్‌యాదవ్, ప్రభాకర్, సరిత శ్రీనివాస్‌గౌడ్, కె.మాదవిభూమేశ్‌గౌడ్, మాజీ ఎంపిటిసి డి.సాయిబాబు, బిఆర్ఎస్ నాయకులు పి.సతీష్‌రెడ్డి, టి.అనిల్‌రెడ్డి, వంగ వెంకట్‌రెడ్డి, కె.భూమేశ్‌గౌడ్, పవన్, శేఖర్, రవీందర్‌రెడ్డి, దత్తుగౌడ్, వెంకటేశ, మరి కొందరు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, నాయకులు వై.శంకర్‌గౌడ్, వి.అశోక్, వంగ నర్సింహ్మారెడ్డి, నర్సింగ్‌రావు, మరి కొందరు, బిజెపి నాయకులు వి.సుదర్శన్,ఇ.శ్రీనివాస్ గోల్డ్,నర్ల రమేశ్, సిఇఒ రవి, సిబ్బంది, పలువురు సంబంధిత అధికారులు, మరి కొందరు నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన..మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి

..అలియాబాద్, జగ్గంగూడ, కేశవరం, లక్ష్మాపూర్ (మూడుచింతలపల్లి సొసైటీ ప్రాంగణంలో) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి ప్రారంభించారు. గురువారం అలియాబాద్,జగ్గంగూడ, కేశవరం, లక్ష్మాపూర్ (మూడుచింతలపల్లి సొసైటీలో) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. దీనిలో శామీర్‌పేట సొసైటీ చైర్మన్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కె.శిరీషకృష్ణారెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, డైరక్టర్లు వి.భూమిరెడ్డి, ఎ.శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కె.బిక్షపతి, ఎల్.నర్సింలుగౌడ్, బాబు సింగ్,మరి కొందరు,మేడ్చల్ ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్లు ఎం.శ్రీకాంత్‌రెడ్డి, ఇర్రి రవీందర్‌రెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకా యల వెంకటేశ, పలువురు కౌన్సిలర్లు ధీరజ్‌గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, జంగారెడ్డి, అజయ్‌కుమార్, బి.మల్లేశ్‌యాదవ్,ప్రభాకర్, సరితశ్రీనివాస్‌గౌడ్, కె.మాదవి భూమేశ్‌గౌడ్, మాజీ ఎంపిటిసి పి.నాగరాజు, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

..రైతు వారోత్సవంలో సోలార్‌పై రైతులకు అవగాహన..పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

..అలియాబాద్ రైతువేదికల్లో ప్రజాపాలన రైతు వారోత్సవాల్లో భాగంగ పిఎం కుసుమ్ ప్రాజెక్టులో వ్యవసాయ క్షేత్రాలలో సౌర విద్యుత్ కేంద్రాలు వాటి లాభాల గురించి, వాటి పనితీరుపై రైతులకు అవగాహన కోసం డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు పలువురు సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు జిల్లా వ్యవసాయ అధికారి కె.చంద్రకళ, విద్యుత్ శాఖ ఎస్ఇ కరుణాకర్‌బాబు, డిఇ రాజు జాన్, ఎడిఇ అశోక్‌రావు, ఎఇ వెంకటనారాయణ, అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీష కృష్ణారెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఐలయ్యయాదవ్, పలువురు డైరక్టర్లు, కౌన్సిలర్లు జశ్వంత్‌రెడ్డి, మాజీ ఎంపిపి డి.ఎల్లుబాయి బాబు, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్, ఎఇఒలు సుధీర్‌కుమార్, రవియాదవ్, డిఎంటి వేణుగోపాల్, ఓం ప్రకాశ్, పవన్‌కుమార్, రైతులు ఎం. సంజీవరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,నరేందర్, పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ మొగులయ్య,కాంగ్రెస్ నేతలు ,అధికారులు

చౌడపూర్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం

చౌడపూర్, మే 7, ప్రభాతవార్త:ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య తెలిపారు.గురువారంమండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని,ప్రభుత్వం నిర్ణయించిన ధర దొడ్డు రకం వడ్లకు 2389/రూపాయలనిసన్న వడ్లకు రూ.500 రూపాయల బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని రైతులకు సూచించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారులు పరిమళ,చౌడపూర్ ఉప సర్పంచ్ రాజు , మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, మందిపల్ సర్పంచ్ నాగరాజు, మాజీ జడ్పిటిసి రాందాస్ , వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,యాత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాము, నీర్ సాబ్ తండా సర్పంచ్ నారాయణ, ఏఈఓలు విశ్వనాథ్ ,భావన,వంశీ, యువకులు,రైతులు పాల్గొన్నారు.

వైన్ షాపుల నిర్లక్ష్యంతో ట్రాఫిక్ సమస్యలు తీవ్రం

జవహర్ నగర్, మే 7.ప్రభాత వార్త: జవహర్ నగర్ ప్రధాన రహదారులపై ఉన్న వైన్ షాపుల వద్ద అస్తవ్యస్తంగా వాహనాల పార్కింగ్ కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నాయని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సజావుగా సాగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, జవహర్ నగర్ ప్రాంతాల్లోని పలు వైన్ షాపుల వద్ద ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించబడుతున్నాయంటూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తోటపల్లి శంకర్ మాట్లాడుతూ, రోడ్డుపై వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలిపివేయడం వల్ల బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని తెలిపారు. ముఖ్యంగా పాదచారులు నడవడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీసులు సాధారణంగా ట్రాఫిక్

నియంత్రణ బాగానే నిర్వహిస్తున్నప్పటికీ, కొన్ని నిర్దిష్ట ప్రాంతాల్లో వైన్ షాపుల యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని విమర్శించారు. పార్కింగ్ సౌకర్యం కల్పించకుండా రోడ్లను ఆక్రమించడం చట్టవిరుద్ధమని, వెంటనే సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప నాయక్, గిరి ప్రసాద్ నగర్ కార్యదర్శి కొండా సత్యం సాగర్, ఏఐటీయూసీ నాయకులు అంబాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీ -యువకుడు మృతి

-తాండూరు కొడంగల్ రోడ్డులో ప్రమాదం

యాలాల మే 7,ప్రభాతవార్త : లారీ బైక్ ఢీ కొట్టుకున్న దుర్ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు.ఈ సంఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని రసూల్‌పూర దేవాలయం ఎదురుగా కొడంగల్ -తాండూరు జాతీయ రోడ్డులో గురువారం చోటుచేసుకుంది.యాలాల ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...దౌల్తాబాద్ మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రవిగౌడు (22) తన బైక్ టిఎస్ 34హెచ్ 1978 నంబరు బైక్‌పై తాండూరు నుండి లక్ష్మీనారాయణపూర్ వైపు వెళుతున్నాడు. అదే మార్గంలో ఎదురుగా వస్తున్న లారీ ఏపి 39 యుఎమ్ 2826 నంబరు గల లారీ ట్యాంకర్ వెళుతోంది.ఈ క్రమంలో బైక్ స్కిడ్ కావడంతో యువకుడు లారీ కింద పడ్డాడు.దీంతో యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దుర్ఘటన వద్ద పోలీసులు ఉన్న దృశ్యం

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం: ప్రీతం

-ఘట్‌కేసర్ ఆర్ఓబి బిల్లు విడుదలతో హర్షం

ఘట్‌కేసర్, మే 7, ప్రభాతవార్త: ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధిపనులకు సీఎం రేవంత్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం అన్నారు. ఘట్‌కేసర్‌లో గురువారం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. స్థానిక మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రీతం విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఘట్‌కేసర్ రైల్వేవంతెన పెండింగ్ బిల్లు రూ.4.18,12,089లు విడుదల చేసినందుకు మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహం ఆవరణలో సీఎం ఫ్లెక్సీకి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌తో కలిసి ప్రీతం పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు బాణాసంచా కాల్చి జైకాంగ్రెస్, రేవంత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని అంటూ నినాదాలు చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్‌లో రైల్వేగేట్ కారణంగా స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారని కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ఆర్ఓబి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని ప్రీతం, పావని జంగయ్యయాదవ్‌లు తెలిపారు. వివిధ కారణాలతో గత 14 సంవత్సరాలుగా వంతెన నిర్మాణ పనుల్లో జాప్యం ఏర్పడిందని, పెండింగ్ బిల్లు కోసం కాంట్రాక్టర్ పనులు నిలిపివేయడంతో డిసిసి అధ్యక్షులు వజ్రేశయాదవ్ ద్వారా జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్‌బాబును కలిసి విజ్ఞప్తి చేయగా సీఎం దృష్టికి తీసుకువెళ్లగా పెండింగ్ బిల్లు రూ.4.18 కోట్లు విడుదల చేశారని హర్షం వ్యక్తం చేశారు. ఆర్ఓబి నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు, రోడ్డు విస్తరణ, నిధులు మంజూరు, పనులు పూర్తి చేయాలని గతంలో పలుసార్లు మంత్రులు, జిల్లా కలెక్టర్, ఆర్అండ్‌బి అధికారులకు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కార్ ప్రాజెక్టుల పేరుతో దోపిడి పాలన చేసిందని, అంబేద్కర్ ఆశయం సమానత్వంతో సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తూ అందరికి సన్నబియ్యం, గురుకులాల్లో విద్య, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ 75 స్కూళ్ల ప్రవేశపెట్టారని ప్రీతం పేర్కొన్నారు.

ఘట్‌కేసర్‌లో సిఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ తదితరులు

ఘట్‌కేసర్ ఆర్ఓబి పూర్తి కావాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నిధులు దశలవారిగా విడుదల చేస్తుందని వంతెన విషయంలో బీఆర్ఎస్, బిజెపి నాయకులు రాజకీయాలు చేయకుండా సర్కారుకు సహకరించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ సర్పంచ్ దక్కి రమేశ, కీసరగుట్ట డైరక్టర్లు సగ్గు అనిత, సామల అమరేందర్, కొమురవెల్లి ఉత్సవ సభ్యులు మెరుగు నరేశ్‌గౌడ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, డిసిసి మాజీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు, పార్టీ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, బొక్క ప్రభాకర్‌రెడ్డి, జేఏసీ నాయకులు బచ్చు ప్రమోద్‌గుప్తా, సొసైటీ మాజీ డైరక్టర్ గాయరు విశ్వనాథం, మాజీ వార్డుసభ్యులు వివి.వెంకటనారాయణ, మెట్టు రమేశ్, సల్లూరి నర్సింగ్‌రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్, మైనారిటీసెల్ అధ్యక్షులు ఎంఎ.ఫారూఖ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు రఫియుద్దిన్, నాయకులు ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, బొక్క సత్తిరెడ్డి, మెట్టు నర్సింహ్మా, సురేశ్‌గౌడ్, ఎండి.సిరాజుద్దిన్, మడిపడిగె శంకర్, ఆశ్రఫ్‌అలీ, ఇరిటం శ్రీనివాస్, రాందాసు, రామకృష్ణ, సల్మాన్‌రాజ్, కడుపొల్ల సుధాకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టిన దేవర వెంకటరెడ్డి

చేవెళ్ల, మే 7, ప్రభాతవార్త : తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రకారం జీవో విడుదలైన సందర్భంగా గురువారం చేవెళ్ల సహకార సంఘం చైర్మన్‌గా దేవర వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వారికి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సింపుల్ సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ కౌన్సిలర్ బండారి శైలజ ఆగి రెడ్డి, శాలువాతో సన్మానించి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా రెడ్డి వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, చేవెళ్ల మాజీ జడ్పిటిసి సభ్యురాలు చింపుల శైలజ, కౌన్సిలర్లు పైండ్ల మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్,నాయకులు అత్తెల్లి రవీందర్ రెడ్డి, మల్గారి శ్రీకాంత్ రెడ్డి, సహకార సంఘం సిబ్బంది పలువురు నాయకులు పాల్గొన్నారు.

దేవర వెంకటరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

రక్తక్యాన్సర్ చిన్నారికి సన్‌రైజ్ ట్రస్టు ఆర్థికసాయం

ఘట్‌కేసర్, మే 7, ప్రభాతవార్త: రక్తక్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారికి సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.25 వేలు ఆర్థికసాయం చేశారు. మల్లాపూర్‌లో నివాసం ఉంటూ ఓప్రైవేటు కంపెనీలో కార్మికునిగా పనిచేస్తున్న గడ్డం నాగరాజు కుమార్తె నక్షత్ర (7) బ్లడ్ క్యాన్సర్‌తో గత రెండు సంవత్సరాలుగా బాధపడుతున్నది. చికిత్సలో భాగంగా వైద్యులు కీమోథెరప్పీ చేయగా చిన్నారి నక్షత్రకు కంటిచూపు కూడా కోల్పోయింది. వైద్య ఖర్చులు అధికం కావడంతో ట్రస్టు సభ్యులు గడ్డం వేణును ఆశ్రయించారు. ఈమేరకు ఘట్‌కేసర్ డివిజన్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.20 వేలు చెక్కు అందజేయగా గడ్డం వేణు రూ. 5 వేలు రోగికి వైద్య ఖర్చుల కోసం ఇచ్చారు. పేదల వైద్యం కోసం ట్రస్టు ఎల్లప్పుడు సహకరిస్తుందని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వై.సుందర్‌రావు, ఎం.శ్రీకాంత్, ఎ.వీరారెడ్డి, ఎం.శరబంద, టి.కృష్ణ, జి.వేణు, ఎ.మహేశ్‌లు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు

త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి

ఘట్‌కేసర్, మే 7, ప్రభాతవార్త: ఘట్‌కేసర్, ఎదులాబాద్ డివిజన్లలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి గురువారం ఘట్‌కేసర్ డిప్యూటి కమిషనర్ అల్లూరి వాణిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఘట్‌కేసర్, ఎదులాబాద్ డివిజన్ల పరిధిలోని కాలనీల్లో గత రెండు నెలల నుంచి మంచినీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారానికి 4 నుంచి 5 రోజుల పాటు నీరు అందడం లేదని కనీసం రోజు వారిగా వచ్చేలా విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిసికి విజ్ఞప్తి చేశారు.

ఘట్‌కేసర్ డిసి వాణికి వినతిపత్రం అందజేస్తున్న బిజెపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి

కార్మికురాలి కూతురు పెళ్లికి సాయం

ఘట్‌కేసర్, మే 7, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అవుషాపూర్‌లో మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలు బోడ లక్ష్మమ్మ బుచ్చయ్యల కూతురు వివాహానికి వైఎస్ రెడ్డి ట్రస్టు, మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్‌రెడ్డిలు ఆర్థికసాయం చేశారు. పెళ్లి కూతురును చేసిన సందర్భంగా ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి-వైఎస్ రెడ్డి ట్రస్టు వ్యవస్థాపకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి ద్వారా రూ.5,000లు, మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేంధర్‌రెడ్డి తరపున రూ.5,000లు మొత్తం రూ.10 వేలు పారిశుధ్య కార్మికురాలు లక్ష్మమ్మ ఇంటికి వెళ్లి ఆర్థికసాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దొళ్ల సాయిలు, లక్ష్మమ్మ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేసిన మాజీ సర్పంచ్ కావేరి మచ్చేందర్‌రెడ్డి

ఆకలిని, దాహాన్ని గుర్తించి స్పందించే గుణమే నిజమైన సేవ

...రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి మే 7 (ప్రభాతవార్త) : సామాన్యులు, బాటసారుల దాహార్తిని తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. గురువారం బాగ్ లింగంపల్లిలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చాతిరి పార్థసారథి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను డాక్టర్ కె.లక్ష్మణ్ లాంఛనంగా ప్రారంబించి ప్రసంగించారు. కార్యక్రమంలో గాంధీనగర్ మాజీ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు జి.భరత్ గౌడ్, బీజేపీ నేతలు జక్కా శ్రీనివాస్,జైపాల్ రెడ్డి , రమేష్ రామ్, టి.నవీన్ ముదిరాజ్, కె.బాబు, హర్ష, మాధవ్ రెడ్డి, జట్కార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు. బాగ్ లింగంపల్లి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పార్థసారథి వివరించారు. పతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో సమాజానికి సాయం చేయాలన్నారు.

మే 12న జన సమితి ప్లీనరీకి భారీగా తరలిరండి

.. జన సమితి నేత నరసయ్య విజ్ఞప్తి

చిక్కడపల్లి మే 7 (ప్రభాతవార్త) : మే 12న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే తెలంగాణ జన సమితి నాలుగోవ ప్లీనరీ సమావేశాలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. గురువారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఆయన జన సమితి నాయకులతో కలిసి ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం ఆవిర్భవించిన తెలంగాణ జన సమితి ఈ ప్లీనరీ సమావేశాలలో భవిష్యత్తు కర్తవ్యాలను నిర్ణయించనున్నదని అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, పాషా, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల వేతనాల పెంపుపై ఒప్పందం సఫలం

చిక్కడపల్లి మే 7 (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది బీడీ కార్మికుల వేతనాల పెంపుదలపై సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న ఉత్కంఠకు తెరపడింది. గురువారం బీడీ యాజమాన్య సంఘం, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సఫలమయ్యాయి. దాదాపు 8 గంటల పాటు సాగిన ఈ చర్చల అనంతరం నూతన వేతన ఒప్పందం ఖరారైంది. వివరాలను గురువారం తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములు వెల్లడించారు. ఈ ఒప్పందం మే 1, 2026 నుండి ఏప్రిల్ 30, 2028 వరకు అమల్లో ఉంటుంది. ప్రస్తుతం ఇస్తున్న వేతనంపై వెయ్యి బీడీలకు 6 రూపాయలు పెంచారు. దీనితో వెయ్యి బీడీల కూలి రూ. 275.22కి చేరింది. బీడీ ప్యాకర్ల రేటుపై నెలకు రూ. 4,500 అదనంగా పెంచేందుకు యాజమాన్యాలు అంగీకరించాయి. బట్టి, చటన్ , ఇతర నెలసరి ఉద్యోగుల జీతంపై నెలకు రూ. 2,200 చొప్పున పెంపుదల లభించింది. ఈ చర్చల్లో యాజమాన్య సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు హితేంద్ర ఉపాధ్యాయ, ఇతర సంఘాల తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా శివరాత్రి బిక్షంను నియమించాలి

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై వడ్డెర సంఘం అసహనం

చిక్కడపల్లి మే 7 (ప్రభాతవార్త) : వడ్డెర కులస్తుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ పదవికి, గత 15 ఏళ్లుగా కుల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న శివరాత్రి బిక్షంను నియమించాలని తెలంగాణ వడ్డెర సంఘం డిమాండ్ చేసింది. గురువారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు, చైర్మన్ శివరాత్రి అయిలమల్లు అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శివరాత్రి అయిలమల్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెర కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమని, అయితే చైర్మన్ నియామకంలో తీసుకున్న నిర్ణయం పునరాలోచించుకోవాలని కోరారు.

సౌర విద్యుత్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,సర్పంచ్ ,ఉపసర్పంచ్,తదితరులు

రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

కేశంపేట, మే 7, ప్రభాతవార్త : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా మండల స్థాయి సమావేశం గురువారం కేశంపేట మండల పరిధిలోని అల్వాల రైతు వేదికలో వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అల్వాల్ గ్రామ సర్పంచ్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు ప్రజా శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఇందులో భాగంగానే మనకు సోలార్ విద్యుత్తు పిఎం కుసుమ్ ద్వారా రైతులకి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని రైతులందరూ వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ విద్యుత్తు అమర్చుకొని ఆర్థిక భరోసా పొందాలని తెలిపారు, వ్యవసాయ యాంత్రికరణ ద్వారా వ్యవసాయాన్ని మరింత ఆధునికంగా సాంకేతికత జోడించి అధిక లాభాలు పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలోఎంపీడీఓ రవిచంద్ర రెడ్డి, ఎంపీవో కిష్టయ్య, ఏడి రవీందర్, ఏఈ ఈశ్వర్, వ్యవసాయ శాఖ ఏ ఈ వో లు వినయ్, నికిల్ రెడ్డి, ప్రశాంత్, సుధ సమీన రాజేశ్వరి,వేముల నర్వ సర్పంచ్ సువర్ణ చిన్న నరసింహ ముదిరాజ్, పుట్టొనిగూడ సర్పంచ్ చప్లి భాస్కర్, మంగళగూడ నరేందర్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ హైమవతిజగదేశ్వర్, ఎక్లాస్కన్ పేట సర్పంచ్ శేఖర్,చింతకుంటపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్,నిర్దవెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, లేమామిడి సర్పంచ్ సులోచన శ్రీనివాస్ ,పొమలపల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, డిప్యూటీ సర్పంచులు, మల్లేష్, కాకునూరు డిప్యూటీ సర్పంచ్ జట్టూరి జయమ్మ నాగిరెడ్డి, కాకుమూరు మాజీ ఉపసర్పంచ్ తైద పర్వతాలు,ఆదర్శ రైతులు జంగయ్య,రాజేందర్ రెడ్డి మండల పరిధిలోని రైతులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చలో పరేడ్ గ్రౌండ్ పోస్టర్ విడుదల

పరేడ్ గ్రౌండ్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య ,ఇతర నేతలు

కేశంపేట, మే 7, ప్రభాతవార్త : మే 10న నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సంబంధించిన చలో పరేడ్ గ్రౌండ్" పోస్టర్‌ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య గురువారం కేశంపేట మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో మండల బిజెపి నాయకులతో కలిసి పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్‌కు వస్తున్న సందర్భంగా సభను విజయవంతం చేయడానికి మండలవ్యాప్తంగా విస్తృతప్రచారం చేపడుతున్నామని తెలిపారు. ఈ సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు సభకు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో కేశంపేట మండల బిజెపి అధ్యక్షురాలు రోళ్ల రాధిక, తలసాని పవన్ కుమార్ రెడ్డి, కుమ్మరి మహేష్, పాండు రంగారెడ్డి, మహేష్, రాఘవేంద్ర చారి , చిర్ర యాదయ్య, దాసరి యాదయ్య, తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లెడు చౌదరిగూడ, మే 7, (ప్రభాతవార్త): ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, తహసీల్దారు జగదీశ్వర్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగ వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సౌర విద్యుత్, సేంద్రియ ఎరువుల వాడకం, వ్యవసాయ యాంత్రీకరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ, తహసీల్దారులు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సౌరవిద్యుత్‌తో రైతులకు ఎంతో లాభదాయకమని అన్నారు. రైతులు భూసార పరీక్షలు చేసుకుని వ్యవసాయ అదికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజేందర్‌రెడ్డి, విద్యుత్ ఏఈ నర్సింహులు, సర్పంచ్‌లు చంద్రశేఖర్, జంగయ్య, నర్సింహులు, రాంచంద్రయ్య, చందునాయక్, జంగయ్య, మాజి సర్పంచ్ యాదయ్య, నాయకులు గోపాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, పంచాయితి కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

సభా స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

పాలమూరు-రంగారెడ్డి సాధన సభ విజయవంతం చేయండి

జిల్లెడు చౌదరిగూడ, మే 7, (ప్రభాతవార్త): పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభను మహావిజయం చేయాలని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర మైనారిటీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డిలు అన్నారు. గురువారం జిల్లెడు చౌదర్ గూడ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేయనున్న టిఆఎస్ సభా ప్రాంగణాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ బీడు భూములకు జీవంపోసి, దక్షణ తెలంగాణ రూపురేఖలను మార్చగల ఏకైక సంజీవని "పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం అని అన్నారు. ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి, బీడు భూముల్లో కృష్ణమ్మ పరవళ్ళ తొక్కాలన్న సంకల్పంతో తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత తలపెట్టిన "పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ" కు రైతన్నలు.. యువకులు.. మహిళలు! భారీ ఎత్తున తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ్ పేట్ అధ్యక్షుడు గవినోళ్ళ శ్రీనివాస్, షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ చీమల రమేష్, సమన్వయ కర్తలు చిలుక ప్రవీణ్ , శీలం వీరెందర్,చామర్తి శీతారామ్,నాయకులు శ్యామ్,శ్రవణ్ గౌడ్, శివరామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కత్తితో దాడికి యత్నం

పరిగి ,మే 7, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా,పరిగి పట్టణంలోని బిసి కాలనీలో వీధిపందుల విషయం తీవ్ర గొడవకు దారితీసింది. వివరాల్లోకి వెళితే, పరిగి బిసి కాలనీకి చెందిన వెంకటేశ్ అనే వ్యక్తి పందులను పెంపకంతో వ్యాపారం చేస్తుంటాడు. కొన్ని రోజులుగా తన పందులు చనిపోతున్నాయని, కాలనీ వాసుల్లోని కొందరి యువకులపై అనుమానం వ్యక్తం చేస్తూ,యువకులతో వాగ్వాదానికి దిగాడు.మాట మాట పెరిగి పరస్పర దూషణలకు దారితీసిన ఘటనలో ఆగ్రహానికి గురైన ఓ యువకుడు, తన ఇంట్లోకి వెళ్లి కత్తితో తిరిగి వచ్చి హల్చల్ చేయడంతో స్థానికులు యువకుడి నుండి కత్తిని లాగేసి,గొడవను అడ్డుకున్నారు.దీంతో కాలనీవాసులు భయాందోళనలకు గురై పోలీసులకు సమాచారం ఇవ్వగా , కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మోహనకృష్ణ తెలిపారు.

ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు

పూడూరు, మే 7, ప్రభాతవార్త : ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందని పరిగి ఎడిఎ శంకర్ రాథోడ్ పేర్కొన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల్లో భాగంగా గురువారం పూడూరు మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ-విద్యుత్తు శాఖల అద్వర్యంలో యాంత్రీకరణ,సౌరవిద్యుత్తు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి ఉపయోగపడే పనిముట్లు,యంత్రాలు,డ్రోన్‌ల వాడకం గురించి వివరించారు. అనంతరం విద్యుత్తు ఏఈఈ రాజునాయక్,ఏడిఈ వెంకట్‌నాయుడు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తీసుకువస్తున్న పిఎం కిసాన్,సోలార్ పంప్‌సెట్ పథకాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి,పూడూరు సర్పంచ్ ఖిజర్‌పాష,పలు గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,పిఎసిఎస్ డైరెక్టర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో డ్రోన్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు తదితరులు

మున్సిపల్ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్‌తో ఆకస్మిక మంటలు

-తప్పిన పెను ప్రమాదం

-పొగలు రావడంతో అలర్ట్ అయిన స్థానికులు

కొత్తూరు, 7, ప్రభాతవార్త; కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో పాత మున్సిపల్ కార్యాలయంలో గురువారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఆకస్మికంగా మంటలు చెలరేగి కలకలం రేపింది. కార్యాలయం లోపల నుంచి పొగలు రావడం గమనించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే మున్సిపల్ కమిషనర్ బాలాజీ, సీఐ నరసయ్య సంఘటన స్థలానికి చేరుకుని మున్సిపల్ సిబ్బందితో కలిసి అప్రమత్తంగా స్పందించారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి మంటలు మరింత వ్యాపించకుండా వేగంగా అదుపులోకి తీసుకువచ్చారు.అధికారుల సకాల చర్యలతో కార్యాలయంలో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించింది. భవనంలోని పాత విద్యుత్ వైర్ల కారణంగానే షార్ట్‌సర్క్యూట్ జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.ఈ ఘటన అనంతరం పాత ప్రభుత్వ భవనాల్లో విద్యుత్ వ్యవస్థల తనిఖీలు నిర్వహించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది

కిషోర బాలికల సంరక్షణ, భద్రత, ఆరోగ్యంపై గ్రామాల్లో అవగాహన

..అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి

..రెండు మండలాల్లో జరిగిన సమావేశాలు

శామీర్‌పేట, మే 7, ప్రభాతవార్త: స్నేహ సమ్మర్ క్యాలెండర్‌లో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు కిషోర బాలికల సంరక్షణ, భద్రత, ఆరోగ్యం, న్యూట్రీషన్ ఆహారం పై అవగాహన కల్పించారు. గురువారం శామీర్‌పేట మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవన్‌లో మహిళా సంఘాల వారికి స్నేహ సమ్మర్ క్యాలెండర్ కార్యక్రమంలో భాగంగా కిషోర బాలికల కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ పాల్గొన్న అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి మాట్లాడుతూ కిషోర బాలికలు ఆరోగ్యంగా ఉండేలా, వారి భద్రతపై, పుష్టికరమైన ఆహారం తీసుకునేలా గ్రామాల్లో మహిళలు అవగాహన కల్పించాలని సూచించారు. డిఆర్‌డిఓ సాంబశివరావు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అజయ్‌లక్ష్మి, మండల విద్యాధికారి కమలాకర్, డిపిఎం ఫైనాన్స్ నిర్మల పలువురు పాల్గొని మహిళలకు వివిధ అంశాలపై అవగాహణ కల్పించారు. దీనిలో వారితో పాటు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి, సిసి నాగశ్రీ, భవాని, అకౌంటెంట్ విజయ,పలువురు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని మహిళా సమాఖ్యలో మహిళా సంఘాల సభ్యులకు కిషోరబాలికల సంరక్షణ, భద్రత, న్యూట్రిషన్, ఆరోగ్యం పలు అంశాలపై డిపిఎం ఆనంద్ అవగాహన కల్పించారు. గురువారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని మహిళా సమాఖ్యలో మహిళల సంఘాల వారికి అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఎస్ఐ సోమిరెడ్డి, మండల ఎపిఎం మునుస్వామి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రవ ాదేవి, డిపిఎం వినతి,

శామీర్‌పేట మండల మహిళా సమాఖ్యలో జరిగిన సంఘాల మహిళలకు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి,పాల్గొన్న డిఆర్‌డిఓ సాంబశివరావు, పలువురు అధికారుల,మహిళల దృశ్యం

పుస్తెలతాడు చోరీ

షాబాద్, మే 7, ప్రభాతవార్త : నడుచుకుంటూ వెళుతున్న మహిళ మెడలో నుండి పుస్తెలతాడు అపహరించి వెళ్లిన ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే నందిగామ మండలం బుగ్గవానిగూడ గ్రామానికి చెందిన భారతమ్మ నందిగామ నుండి మద్దూరు గ్రామానికి వెళుతుండన్నారు. ఈ నేపథ్యంలో మద్దూరు గేటు నుండి గ్రామానికి వెళుతున్న సమయంలో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును అపహరించి కెళ్ళినట్లు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

పుస్తెలతాడు అపహరించికెళ్ళిన దుండగులు

అల్లరిమూకలపై ఉక్కుపాదం మోపుతాం

-శాంతి భద్రతలకు భంగం కల్గిస్తే చర్యలు తప్పవు

-రౌడి షీటర్‌లు మార్పు తెచ్చుకుని బాధ్యతాయుతంగా ఉండాలి

-మొకిల పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక

చేవెళ్ల, మే 7, ప్రభాతవార్త : శాంతి భద్రతలకు భంగం కల్గిస్తే చర్యలు తప్పవని, రౌడి షీటర్‌లు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకుని బాధ్యతాయుత పౌరులుగా మారాలని మొకిల పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మొకిల పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్‌లు అనుమానితులు, పాత నేరస్తులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొకిల పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలకు భంగం కల్గించేవారు ఎవరైనసరే సహించేదిలేదన్నారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుడదన్నారు. ప్రతి ఒక్కరి కదలికలపై పోలీసులునిఘా ఉంటుందని, పాతనేరస్తులు మళ్లీ నేరాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గొడవలు, బెదిరింపులు, దౌర్జన్యాలు,మద్యం సేవించి హంగామా చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలన్నారు. సోషల్ మిడియాలో తప్పుడు ప్రచారాలు అసభ్య,పోస్టులు లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదన్నారు.యువత ,చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉపాధి,కుటుంబ బాధ్యతలు సమాజసేవపై దృష్టి పెట్టాలన్నారు.రాత్రి వేళల్లో అనుమానస్పదంగా సంచరించవద్దని, ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే స్దానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.గ్రామాలల్లోని కాలనీల్లో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలన్నారు.రౌడీషీటర్‌లు ఇకపై ఇళ్ల దగ్గర పెట్టుకుని జీవనం సాగించాలన్నారు. సమాజంలో అలజడిలు సృష్టించే అల్లరి మూకలపై ఉక్కుపాథం మోపుతామన్నారు. రౌడీ షీటర్‌లు తరచూ పోలీస్‌స్టేషన్‌లో సంతకాలు పెట్టాలన్నారు. రౌడీ షీటర్‌లపై పోలీసుల నిఘా నిత్యం ఉంటుందని మొకిల పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

రౌడి షీటర్‌లకు కౌన్సిలింగ్ ఇస్తున్న మొకిల పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

రైతులకు ఆదనంగా మరో రెండు గంటలు త్రీఫేజ్ విద్యుత్

-విద్యుత్ శాఖ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి పటేల్ వెల్లడి

చేవెళ్ల, మే 7, ప్రభాతవార్త : రైతులకు అదనంగా మరో రెండు గంటలు త్రీ ఫేజ్ విద్యుత్‌ను అందజేస్తామని విద్యుత్ శాఖ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి పటేల్ అన్నారు. గురువారం చేవెళ్ళ మండలం గుండాల, చేవెళ్ల గ్రామాల రైతులతో విద్యుత్ శాఖ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి పటేల్, చీఫ్ ఇంజనీర్ పాండే నాయక్, సైబర్ సీటీ ఎస్పీ చంద్రశేఖర్,డిఇఇ రమేష్ చంద్రతో కలిసి విద్యుత్ అధికారులు ముఖా ముఖీ నిర్వహించారు. గండాల,చేవెళ్ల గ్రామాల్లోని రైతుల పోలాలను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు త్రీఫేష్ విద్యుత్ సరిపోవడం లేదని రైతుల చేసిన పిర్యాదుకు స్పందించిన విద్యుత్ శాఖ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి పటేల్ స్వయంగా రైతుల సమక్ష్యంలోనే సమస్యలను పశీలించారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న త్రీ ఫేజ్ విద్యుత్‌ను మరో రెండు గంటలు అదనంగా సరఫరా చేయాలని రైతులు బుద్దన్నగారి నరోత్తంరెడ్డి, కనకమామిడి నర్సింహరెడ్డిలు కోరారు. రైతుల సౌకర్యర్దం అందనంగా మరో రెండు గంటలు త్రీ ఫేజ్ విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి పటేల్ అన్నారు. రైతులకు ఏలాంటి అంతరాయం కలుగకుండా ఉంచే విధంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అదికారులను అదేశించారు. రైతుల తమ వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ విద్యుత్ అందించి రైతులు మెరుగైన విద్యుత్‌ను వాడటంతో పాటు అర్దికంగా మెలు జరుగుతుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పిఎం కుసుమ్ కాంపోనెంట్ పథకం కింద మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమంను నిర్వహిస్తున్నామన్నారు.రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వ్యవసాయ సంపుసెట్లకు సామర్ధ్యంతో కూడిన సౌక విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేస్తామన్నారు.పంపు సెట్లు వినియోగస్తున్న సమయంలో ఉత్పత్తి అయ్యే ఆదనపు సోలార్ విద్యుత్,అలాగే పంపు సెట్లు ఉపయోగంలో లేని సమయంలో ఉత్పత్తి అయ్యే మొత్తం విద్యుత్ గ్రిడ్‌కు పంపబడుతుందన్నారు. వివరాలు డిస్కం ఏర్పాటు చేసిన మీటర్‌లల్లో నమోదు చేస్తామన్నారు. డిస్కంల ద్వారా విద్యుత్‌ను కోనుగోలు చేసి రైతులకు ఏడాది పోడవునా ఆదనపు ఆదాయం లబిస్తుందన్నారు.సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసిన తరువాత ఐదు సంవత్సరాల పాటు నిర్వహణ మరమ్మతులు సంబందిత సంస్దల ద్వారా ఉచితంగా అందిస్తామన్నారు. డిస్కం నుండి సాధారణ విద్యుత్ వినియోగం అవసరం లేకుండా పంపు సుట్లు పూర్తిగా సోలార్ విద్యుత్‌తోనే పనిచేస్తాయన్నారు. మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం కింద ఎంపికైన 81 గ్రామాల్లో గ్రిడ్‌కు అనుసంధానమైన వ్యవసాయ పంపుసెట్ల సౌరీకరణకు కేంద్ర ప్రభుత్వంలోని ఎంఎన్ఆర్ఈ ద్వారా 30 శాతం ఆర్దిక సహాయం అందిస్తామన్నారు. మిగిలిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు.రైతులపై ఏలాంటి ఆర్దిక భారం ఉండకుడదని ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయన్నారు.విద్యుత్ అదికారులు రైతులతో నేరుగా మాట్లాడటంతో రైతుల సమస్యలు తెలుసుకుని, పరిష్కిరించడంతో పాటు రైతులకు నిత్యం అందుబాటులు విద్యుత్ అదికారులుంటారన్నారు.

చేవెళ్లకు చేందిన రైతు కనకమామిడి నర్సింహరెడ్డితో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న విద్యుత్ శాఖ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి పటేల్

గృహ నిర్మాణ దారులకు కొత్త బట్టలు పెడుతున్న నాయకులు

సొంతింటికి పెద్ద కొడుకులా

జిల్లెడు చౌదరిగూడ, మే 7, (ప్రభాతవార్త): సొంత ఇళ్లల్లో పెద్ద కొడుకులా కొత్త బట్టలు పెట్టి ఇళ్ల ప్రారంభం చేయించాడు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చెన్నారెడ్డిగూడ, పెద్ద ఎల్కిచర్ల, కాస్లాబాద్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లను సర్పంచ్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రారంబభించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ దారులకు కొత్త బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం సొంతింటి కళ నెరవేరుస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకం అర్హులందరికి అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రాంచంద్రయ్య, జంగయ్య,నర్సింహులు, మాజి సర్పంచ్‌లు బాల్‌రాజు, యాదయ్య, నాయకులు గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటనర్సింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, సలీమ్, రజిత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

కుల్కచర్ల,మే,7 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని డిసిసి జిల్లా ఉపా ధ్యక్షులు భీంరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు అన్నారు.నూతంగా కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన గోపాల్ నాయక్‌ను స్థానిక నాయ కులతో కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పార్టీ కోసం పనిచేసిన వారిని ఉన్నత స్థాయి స్థానాలు కల్పిస్తుందన్నారు.అంతర్గత విభేదాలకు తావివ్వకుండా పార్టీ బలోపేతం దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రతి కార్యకర్తకు అన్ని విధాలా అండగా ఉంటూ సమస్యలను తెలుసుకొని అన్ని విధాలుగా కృషిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిరంపల్లి సర్పంచ్ గడ్డం వెంకటయ్య, యుత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగయ్య, సినియర్ నాయకులు దేవ్‌జా నాయక్,లాల్యా నాయక్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

గోపాల్ నాయక్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు

పిఎం సూర్య ఘర్, పిఎం కుసుం పథకం సద్వినియోగం చేసుకోవాలి

రంగారెడ్డి అర్బన్ మే7,ప్రభాతవార్త : ప్రధానమంత్రి సూర్య ఘర్, పీఎం కుసుం పథకం రైతులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించుకోవాలని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్ సూచించారు. శుక్రవారం ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పునరుత్పాదక ఇంధన ఈ కార్య క్రమానికి శంషాబాద్ మండలంలో రాజేంద్రనగర్ డిఇ రత్నాకర్ రావు, ఎడిఇ రమేష్‌లతో కలిసి రైతులకు సోలార్ విద్యుత్‌పై అవగాహన కల్పిం చారు. శంషాబాద్ మండలం మల్కారం రైతువేదికలో జరిగిన కార్య క్రమానికి ఎలక్ట్రికల్ ఎఇఎస్‌లు వ్యవసాయశాఖ అధికారులు శంషాబాద్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, వ్యవసాయ రైతులు హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ శ్రీరామ్మోహన్

ఘనంగా మాజీ మంత్రి చందుమహారాజ్ వర్ధంతి

తాండూరు, మే 7, ప్రభాతవార్త : కాంగ్రెస్ దిగ్గజం, దివంగత మాజీ మంత్రి ఎం.చందు మహారాజ్ వర్ధంతిని తాండూరులో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజు ఆద్వర్యంలో పట్టణంలోని విలియమూన్ చౌరస్తాలో ఉన్న చందు మహారాజ్ విగ్రహానికి పలువురు నాయకులు, అభిమానులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజా, చందు మహారాజ్ తనయుడు, సీనియర్ నాయకులు నరేష్ మహారాజ్, డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, పి.బస్వరాజ్, చెనిమిళ్ల మల్లన్న, ఎంఏ అలీం, సర్దార్‌ఖాన్, లింగదల్లి రవికుమార్, సత్యమూర్తి, బాతుల వెంకటేష్, సుదర్శన్‌గౌడ్ నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ.. తాండూరు ప్రాంత అభివృద్ధికి చందుమహారాజ్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. ఆయన చూపిన బాటలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

చందూ మహారాజ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు.

మహావీర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ధారూర్,మే 7,ప్రభాత వార్త:

ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో మహవీర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నిరటి లక్ష్మి మ్మ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ఈ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం సంతోషదాయకమని అన్నారు. సాధారణ జ్వరం నుండి దీర్ఘకాలిక వ్యాధుల వరకు వైద్యులు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మహవీర్ ఆసుపత్రి వైద్య బృందం,ఉప సర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్, వీరేందర్ రెడ్డి,శ్రీనివాస్, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇద్దరు చిన్నారులతో యువతి అదృశ్యం

ఆందోళనలో కుటుంబ సభ్యులు

జవహర్ నగర్, మే 7, ప్రభాతవార్త: జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు చిన్నారులతో కలిసి ఓ మహిళ అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ బీజేఆర్ నగర్‌కు చెందిన రొయ్యల మహిమా రాణి (25) స్థానిక కాలనీలో నివాసం ఉంటోంది .ఈ నెల 7వ తేదీన ఉదయం సుమారు 11 గంటల సమయంలో మహిమా రాణి తన కుమార్తె బ్లెస్సీ, కుమారుడు ప్రేమ్ జోషువాతో కలిసి కారులో ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం బంధువులు, తెలిసిన వారు మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ వారి ఆచూకీ లభించలేదు.దీంతో మహిమా రాణి తల్లి రొయ్యల లక్ష్మి మ్మ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.